RNI:TS-28-0030298

తెలంగాణ

డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 250 శనివారం, సెప్టెంబర్ 26, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర

గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ

- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్
- అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్



హైదరాబాద్ :
అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు. నిజామాబా ద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

కేసీఆర్ భూములపై విచారణకు

ప్రత్యేక కమిటీ

హైదరాబాద్ : భూ అక్రమాలు, ఆక్రమణల గుట్టు విప్పే ందుకు శాసనసభ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికోసం ఉత్తర్వు లు జారీ చేసింది. మొత్తం 16 అంశాలపై విచారణ చేయాలని నిర్ణయించింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, కేటీఆర్, హరీశ్‌రావులతోపాటు వారి కుటుం బసభ్యులు, ఇంకొందరు బీఆర్ఎస్ నేతలకు సంబంధించి ఆయా గ్రామాల్లోని భూముల వివరాలను విచారణ అంశాల్లో చేర్చింది. వీరి ఆధీనంలోని భూముల్లో ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయి. వీటితో పాటు ఎసైన్డ్, ఇతర భూముల ఆక్రమణలు, కొనుగోళ్లు జరిగాయన్న ఆరోపణల నిగ్గు తేల్చాలని విచారణ కమిటీకి నిర్దేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు ఉత్తర్వులు జారీచేశారు.సంబం ధిత జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణసంబంధిత జీవోను బుధవారం జారీ చేసినప్పటికీ ఇది గురువారం వెలుగులోకి వచ్చింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్? ఎ.శ్రీదేవసేనను కమిటీ ఛైర్?పర్సన్?గా నియమించారు. స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, సర్వే అండ్? ల్యాండ్? రికార్డ్స్ శాఖల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్?గాంధీ హనుమంతు, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో పాటు ఆయా భూములున్న జిల్లాలకు చెందిన కలెక్టర్‌లు సభ్యులుగా ఉంటారు. తుది నివేదిక ఇచ్చేలోగా అంశాల తీవ్రతను అనుసరించి మధ్యంతర నివేదికలను సమర్పించాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. రంగారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, హైదారాబాద్? జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణను ఈ కమిటీ చేపట్టనుంది.



బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు

న్యూ ఢిల్లీ :
బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వటం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి భారత్ ముందు పాకిస్థాన్ మొకరిల్లాల్సి వచ్చిందన్నా రు. శు క్రవారం, అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్లో ఎడిషన్‌ను కేంద్ర హోం మంత్రి గ్రేటర్ నొయిడాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో రక్షణ ఉత్పత్తుల తయారీ భారీగా పెరిగిందని అమిత్? షా చెప్పారు. 80దేశాలకు మన రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్స్ ఉగ్రవాదుల భరతం పడుతున్నాయని అన్నారు.' 'దేశవ్యాప్తంగా రక్షణ ఉత్పత్తుల అభివృద్ధి జరిగింది. మన రక్షణ ఉత్పత్తి రూ.1,78,000 కోట్లను దాటింది. 2013-14తో పోలిస్తే రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లో 56రెట్లు వృద్ధి సాధించాం. 80 దేశాలకు దేశ రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. యూపీలో తయారైన బ్రహ్మోస్ పాకిస్థాన్ నిద్రను దూరం చేస్తోంది. ఇది మార్పుకు అతిపెద్ద సంకేతం. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్ మావోయిస్టులు, ఉగ్రవాదులకు నిద్రను దూరం చేసింది." -అమిత్ షా,కేంద్ర హోంశాఖ మంత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉన్న రాజకీయ స్థిరత్వాన్ని అమిత్? షా కొనియాడారు. వరుసగా మూడు పర్యాయాలు ప్రజల విశ్వాసాన్ని సంపాదించు కున్న మోదీ, విధానాలను రూపొందించడమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూశారని చెప్పారు. అందువల్లే భారత్? గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్? తన వృద్ధి రేటును నిలబెట్టుకోవడమే కాకుండా దానిని మరింత వేగవంతం చేసిందని షా అన్నారు. 2047ఆగస్టు 15 నాటికి భారత్? అన్ని రంగాల్లో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందన్న మోదీ సంకల్పం నిజమౌతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



23 రోజుల్లో ఎవరూ ఎక్కని 20 శిఖరాల అధిరోహణ



దిరాంగ్ :దిరాంగ్ లోని 20 మంది సభ్యులు గల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ బృందం ఒక మైలురాయిని చేరింది. ఈ బృందం లడఖ్‌లోని ఒక్కొక్కటి ఆరువేల మీటర్ల పైగా ఎత్తున్న, ఎవరూ ఎక్కని 20 పర్వత శిఖరాలను 23 రోజుల్లో అధిరోహించారు. లడఖ్ పర్వత శ్రేణిలోని చమ్సర్-లుంగ్సర్, గ్యామా నాలా, చోకులా ప్రాంతాల్లో ఉన్న వీటిని ఇంతకుముందు ఎవరూ అధిరోహించలేదు. ఈ బృందానికి కల్నల్ రణ్‌వీర్ సింగ్ జమ్వాల్ నాయకత్వం వహించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఈ బృందాన్ని ప్రశంసిం చారు.అత్యంత ఎత్తయిన ప్రాంతాల్లో పర్వతారోహణ, సాహ క్రీడల్లో భారతదేశ సామర్థ్యాలను నిరూపించేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. భవిష్యత్ తరాలకు పర్వతారోహణపై స్ఫూర్తినిచ్చేందుకు కూడా ఇది ఉపయో గపడుతుందని అన్నారు.

విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా - గంగమ్మ ఒడికి చేరిన

ఖైరతాబాద్ గణనాథుడు

హైదరాబాద్: అశేష భక్త వాహిని జయజయ ధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమ జ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగి సింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరు కున్నాడు. ఈ క్రతువును చూసేం దుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్ నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్ టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్‌లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహారాజ్ కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మారోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు.ఘనంగా ఖైరతాబాద్? గణేశుని శోభాయాత్రబడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదా య మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహారాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నా డు. నిమజ్జనాల సందర్భంగా హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భారీ భద్రతా వలయంలో హైదరాబాద్‌గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నగరాన్ని భారీ భద్రతా వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.



మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని

మంత్రి ఉత్తమ్‌కు హరీష్‌రావు లేఖ



హైదరాబాద్ : ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొన సాగుతున్నందున మోటార్లు నడిపి రిజర్వా యర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సూచించారు. ఈ మేరకు శు క్రవారం లేఖను రాశారు.ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేశారు. ?గోదావరి జలాల ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించి, 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారని వెల్లడించారు.

సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి

ఈడీ నోటీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 25 :
శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ అధికారులు (శు క్రవారం) నోటీసులు జారీ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన విచారణకు రావాలని ఈ నోటీసులో తెలిపారు. రూ. 2.1 కోట్ల లావాదేవీలపై ఆరా తీయను న్నారు. తెలంగాణ పోలీసులు నమో దు చేసిన ఆధారంగా ఈడీ అధికా రులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలు స్తోంది.ఫ్రీ లాంచ్ పేరుతో కొనుగో లుదారుల నుంచి నగదు వసూలు చేసినట్లు అరికెపూడి గాంధీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నిధులను కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో రూ. 161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. మరో విడతలో రూ. 12.6 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటివరకు 56 బ్యాంక్ ఖాతాలను అధికారులు సీజ్ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణను 2024లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.



సామాజిక సంస్కరణలపై

దృష్టి పెట్టండి



న్యూ ఢిల్లీ : ఓటు బ్యాంకు రాజకీయాలకు బదు లుగా సా మాజిక సంస్కరణలు, సానుకూల మార్పులపై దృష్టి సారించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు శుక్రవారం పిలుపు నిచ్చారు. వారణాసి నుంచి వాడ్‌నగర్ వరకు సాగుతున్న సేవా యాత్ర (మోటార్ సైకిల్ ర్యాలీ)లో పాల్గొంటున్నవారితో వర్చువల్?గా మాట్లాడారు. గత 12 ఏళ్లలో దేశంలోని నగరా లు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని మోదీ పేర్కొన్నారు. దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగిందని ఆయన అన్నారు." మహాత్మా గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే, బ్రిటిష్ వారికి వ్యతిరే కంగా పోరాడటం, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించడంతో పాటు, ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా నిలిచా రని మనకు అర్థమవుతుంది. సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. కాబట్టి రాజకీయ కార్యకర్తలుగా మనం కూడా ఓటు బ్యాంకుల గురించి ఆలోచించకుండా, సామాజిక సంస్కరణ, సానుకూల మార్పు దిశగా కృషిని కొనసాగించాలి.

తెలంగాణ డైలి న్యూస్ ఎఫెక్ట్...

దిగివచ్చిన అధికార యంత్రాంగం

- సంతోషం వ్యక్తం చేసిన స్థానికులు దుకాణదారులు





పరిగి, సెప్టెంబర్ 26 (తెలంగాణ డైలి న్యూస్) :

నత్తనడకన సాగుతున్న డ్రైనేజీ పనులపై ఒక్క పత్రిక ప్రకటనతో స్పందించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్, వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని రద్దీ ప్రాంతమైన పాత వాసవి బట్టల షాప్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్మించవలసిన సైడ్ డ్రైనేజీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ పనులు నత్తనడకన సాగాయి. ఈ అస్తవ్యస్త పనుల కారణంగా ఆ మార్గంలోని స్థానిక దుకాణదారులు, వ్యాపారస్తులు తీవ్ర ఆందోళనకు, ఆవేదనకు గురయ్యారు. దుకాణాల ముందు సైడ్ డ్రైనేజీ నిర్మించి పై కప్పు వెయ్యక పోవడంతో తాత్కలికంగా తడుకలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పేరుకుపోయిన మురుగు నీరు పేరుకుపోయి దుర్వాసన రావడం వల్ల అటువైపుగా వినియోగదారులు రాకపోవడంతో దీనివల్ల వ్యాపారాలు పూర్తిగాడ పడిపోయి, గత మూడు నెలలుగా తాము తీవ్రమైన ఆర్థిక నష్టాల్లో ఉన్నాము కనీసం కిరాయిలు కూడా కట్టే పరిస్థితిలో లెమని స్థానిక దుకాణదారులు వాపోయారు. దింతో అందరు కలిసి ఇటి విషయంపై " ?తెలంగాణ డైలి న్యూస్" దిన పత్రిక ను సంప్రదించిన ?బాధిత దుకాణదారుల కష్టాలను స్వయంగా తెలుసుకున్న "తెలంగాణ డైలి న్యూస్" దినపత్రిక, ప్రజా సమస్యలపై తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించింది. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, ఈ సమస్యపై "తెలంగాణ డైలీ న్యూస్" లో ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ప్రజా సమస్యలను వెలికితీయడంలో మన పత్రిక ఎప్పుడూ ముందుంటుందని మరోసారి నిరూపించింది.

– స్పందించిన అధికారులు..

తెలంగాణ డైలి న్యూస్" లో ప్రచురితమైన కథనం అధికారుల్లో కదలిక తెచ్చింది. పత్రిక కథనాన్ని తీవ్రంగా పరిగణించిన మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి జాప్యానికి తావులేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో, పనులు ప్రారంభించేందుకు సరిపడా భారీ ఎత్తున నిర్మాణ సామగ్రిని (మెటీరియల్) నిర్మాణ స్థలానికి రప్పించారు. తక్షణమే పనులు పునఃప్రారంభించి, వేగంగా పూర్తి చేస్తామని వారు హామీ ఇవ్వడంతో స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

– సంతోషం వ్యక్తం చేసిన స్థానికులు

తమ సమస్యను ప్రభుత్వం అధికారుల ఉన్నత స్థాయి దృష్టికి తీసుకువెళ్లి, తక్షణ స్పందనకు కారణమైన "తెలంగాణ డైలీ న్యూస్" దినపత్రిక యజమాన్యానికి, సంపాదక వర్గానికి విలేకరులకు స్థానిక వ్యాపారులు, దుకాణదారులు, సంతోషం వ్యక్తం చేశారు. నిరుపేదల, సామాన్యుల పక్షాన నిలబడి, అన్యాయాలను ఎదిరిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న 'తెలంగాణ డైలి న్యూస్' ప్రయాణం ఇలాగే నిర్భయంగా, ప్రజల గొంతుకై కొనసాగాలని వారు కోరారు.

దోమలో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



దోమ, సెప్టెంబర్ (తెలంగాణ డైలి న్యూస్) : భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త, మార్గదర్శకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను దోమ మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ?ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంగు మల్లేశం మాట్లాడుతూ, అంత్యోదయ సూత్రంతో సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని దీన్ దయాళ్ ఆశించారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?దేశ ప్రగతికి ఆయన అందించిన సేవలను, అనుసరించిన సిద్ధాంతాలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. సమాజంలో బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆయన జీవితాంతం పనిచేశారని పేర్కొన్నారు. యువత, కార్యకర్తలు ఆయన మార్గదర్శకాలను జీవితంలో ఆచరించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న పైకప్పు.. పిల్లలకు పొంచిన ముప్పు!

- శిథిలావస్థకు చేరిన కైలాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రం
- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది ఆందోళన
- కొత్త భవనానికి నిధులు మంజూరు చేయిస్తానన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

పరిగి, సెప్టెంబర్ 26 (తెలంగాణ డైలి న్యూస్) :

అంత్యోదయ ఆశయంతో దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు, ఏకాత్మ మానవతావాద ప్రతిపా దకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పరిగి పట్టణ మండల పరిధిలో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు ప్రత్యేక అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ?స్థానిక బాలాజీ నగర్, కొడంగల్ చౌరస్తా, అలాగే రూఫ్ ఖాన్ పెట్ గేట్ వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించిన ఈ వేడుకలకు పరిగి పట్టణ, మండల బీజేపీ కుటుంబ సభ్యులు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

– పండిత్ దీన్ దయాళ్ కృషి మరువలేనిది – అనసూయ శ్యాంసుందర్

ఈ వేడుకల్లో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్ మాట్లాడుతూ... పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధానమం త్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన



ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలు సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతికి మార్గదర్శకాలని అన్నారు. దీన్ దయాళ్ నిరాడంబరమైన జీవితం గడుపుతూ దేశ సేవకు అంకితమయ్యారని, 'పాంచజన్య'తో పాటు పలు పత్రికల్లో సంపాదకుడిగా, రచయితగా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన జీవితం, ఆలోచనలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఆమె కొనియాడారు.

– దేశ అభివృద్ధికి మార్గదర్శకులు – బాలకృష్ణారెడ్డి

అలాగే, పరిగి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుండెపల్లి బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన అంత్యోదయ (కడపటి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందడం) సిద్ధాంతం దేశ అభివృద్ధికి ఎంతో మార్గదర్శకమని తెలిపారు. కడపటి వాడికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు రాంరెడ్డి, పదాధికారులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, భీమయ్య, శ్రీనివాస్, రాము, యాదయ్య, రఘు తదితర వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్, సెప్టెంబర్ 25

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కైలాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరి చిన్నారులకు ప్రమాదకరంగా మారింది. భవనం పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అంగన్‌వాడీ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను అంగన్‌వాడీ టీచర్, ఆయాలు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అంగన్‌వాడీ కేంద్రం పరిస్థితిని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని, నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం అం గన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆదినాథ్, బీజేపీ నాయకులు, , కైలాష్‌నగర్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాక్షేమం కోసం శ్రమించే జర్నలిస్టుల సేవలు ఎనలేనివి..

- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, సెప్టెంబర్ 26 (తెలంగాణ డైలి న్యూస్) : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఎనలేని వారధిలా నిలిచి, ప్రజా సంక్షేమం కోసం జర్నలిస్టులు అహర్నిశలు శ్రమిస్తున్నారని పరిగి శాసనసభ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కొనియాడారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల ఇరవై ఏడవ తేదీన ఘనంగా జరగబోయే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్ - 143) జిల్లా మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఘనంగా ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో ప్రతి క్షణం ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా, ప్రాణాలను సైతం



లెక్కచేయకుండా నిజాలను నిర్భయంగా సమాజం ముందుంచుతున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివని కొనియాడారు.ప్రజల గొంతుకగా మారి, ప్రభుత్వాలకు అద్దంలా నిలిచే జర్నలిస్టులు సమాజానికి నిజమైన వెలుగునిస్తున్నారని ఆయన ప్రశంసించారు. అంకితభావంతో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని, వారికి అన్ని విధాల అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. కష్టకాలంలోనూ బాధ్యతను విస్మరించకుండా పనిచేసే జర్నలిస్టు కుటుంబాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ కుమార్, కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ, భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, పరిగి డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాము, యూనియన్ నాయకులు బాబయ్య, మీరు యూసుఫ్, సతీష్, ముక్తార్, రాఘవేందర్, ఇస్మాయిల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరులో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



కొమరం భీం, సెప్టెంబర్ 25 : బెజ్జూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు.సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామల తిరుపతి, మాజీ సర్పంచులు వసీవుల్లా ఖాన్, రాకేష్, కిష్టయ్య, జాడి దిగంబర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల విచారణ కమిటీలో దళిత మంత్రులను చేర్చాలి..

- భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య డిమాండ్



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 26 (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణలో పేదల అభ్యున్నతి కోసం కేటాయించిన అసైన్డ్ భూముల అక్రమాలపై ప్రభుత్వం విచారణ కమిటీ వేయడాన్ని భూ రక్షణ సమితి స్వాగతించింది. అయితే, ఆ కమిటీ నిజమైన పేదలకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేలా ఉండాలని భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన భూ రక్షణ సమితి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షల అసైన్డ్ కుటుంబాలు, 60 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, వారి సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణే లక్ష్యంగా తమ పోరాటం సాగుతుందని ఆయన తెలిపారు. ?ఈ సందర్భంగా పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని కీలక అంశాలను ప్రభుత్వం ముందుంచారు. రాష్ట్రంలో 80 శాతానికి పైగా అసైన్డ్ భూములు పొందినవారు దళిత, గిరిజన బిడ్డలేనని, కాబట్టి ఏర్పాటు చేసిన విచారణ కమిటీలో దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రులను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కొన్ని జిల్లాలకే పరిమితం చేయకుండా ఈ భూ విచారణను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో అసైన్డ్ భూముల అక్రమాలు ఎక్కడెక్కడ జరిగాయో తమకు పూర్తి అవగాహన ఉందని, కాబట్టి రాష్ట్ర మరియు జిల్లా స్థాయి కమిటీలలో భూ రక్షణ సమితి ప్రతినిధులకు సముచిత స్థానం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమంగా అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు. ?రాష్ట్రంలో లక్షలాది మంది ఓటర్లుగా ఉన్న పేదలను ఎవరూ విస్మరించలేరని, తమ ఓటు హక్కు ఎప్పుడూ పేదల భూములకు సంపూర్ణ హక్కు కల్పించే వారికే ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో మిద్దెపాక సిద్దులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సులుగురు శివశంకర్, సింగరయ్య గౌడ్, హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ, రాష్ట్ర సెక్రటరీ కొమ్ము సామేల్, యూనివర్సిటీల ఇంచార్జ్ ఎర్ల సంపత్, రాష్ట్ర ఐటీ వింగ్ జవాజీ వెంకటేశ్వర ప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాజశేఖర్, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ కరోళ్ల అన్నమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల నర్సింగరావు, నత్తి కోర్నెల్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చౌదగారి సంజీవ్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు డప్పు బాలకిష్టయ్య, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ లు సాయన్న, ఎర్రబోతుల కనకయ్య, జహీరాబాద్ ఇంచార్జ్ మండపతి నాగయ్య స్వామి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోత్కూర్ మల్లేష్, సూర్య సత్యనారాయణ, మహబూబ్ నగర్ జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ మోటి రామకృష్ణారెడ్డి, భూ రక్షణ సమితి నవాబుపేట మండలాధ్యక్షులు బి. గోపాల్, యన్మన్ గండ్ల ఉపాధ్యక్షులు రాపోలు దామోదర్, దేపల్లి, ప్రధాన కార్యదర్శి కోస్గి శంకర్, కొండాపూర్ కోశాధికారి సుదర్శన్ చౌదూర్, కొల్లూరు కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని నిమజ్జన ప్రారంభ పూజలో ఎమ్మెల్సీ దండే విఠల్



కొమరం బీం, సెప్టెంబర్ 25
కాగజ్‌నగర్ పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని నిమజ్జన ప్రారంభ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష్ చౌదరి, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకులు చేపట్టారు.

మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన



నర్సంపేట, సెప్టెంబర్ 25(): విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు నర్సంపేట ప్రభుత్వ మైనారిటీ పాఠశాలలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలత విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నియంత్రణ, భావోద్వేగ సమతుల్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన, తోటి విద్యార్థుల ప్రభావం వంటి సమస్యలను అధిగమించేందుకు అనుసరించాల్సిన మార్గాలను వివరించారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, తమ సమస్యలను మనసులో దాచుకోకుండా అవసరమైన సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నిపుణుల సహాయం తీసుకోవాలని డాక్టర్ శ్రీలత సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వి అహంకారపు మాటలు..

- జర్నలిస్టులనే అవమానిస్తారా...
- జర్నలిస్టు యూనియన్లకు రాజకీయాలు రుద్దుతారా..
- ఎమ్మెల్యే బేషరతుగా జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలి



పరిగి, సెప్టెంబర్ 26 (తెలంగాణ డైలీ న్యూస్) :
అధికార అహంకారంతో జర్నలిస్టు యూనియన్‌ను అవమానించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, ప్రజలకు పాలకులకు వారధిలా నిలిచి నిరంతరం శ్రమించే జర్నలిస్టు లను కించపరచడం సిగ్గుచేటని వికారాబాద్ జిల్లా టి యు డబ్ల్యూ జె హెచ్ 143 యూనియన్ సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. పరిగి ఎమ్మెల్యే జర్నలిస్టుల పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, వారిని తీవ్ర పదజాలంతో అవమానించడంపై జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు లోకంలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ..
?ఈనెల 7వ తేదీ ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించ తలపెట్టిన మహాసభలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించి, గౌరవపూర్వకంగా ఆహ్వానించేందుకు వెళ్లిన బహుజన జర్నలిస్టులను పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలోనే అవమానించిన పరిగి ఎమ్మెల్యే వెంటనే సంఘం సభ్యులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగోస్తంభంగా భావించే మీడియా ప్రతినిధులపై ప్రజాప్రతినిధే స్వయంగా ఈ విధంగా దాష్టీకానికి దిగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. పరిగి మండల యూనియన్ అధ్యక్షుడిని ఏమాత్రం గౌరవం లేకుండా మర్యాద లేకుండా “రారా, పోరా” అంటూ ఏకవచనంతో సంబోధించడం ఎంతవరకు సమంజసమని యూనియ న్ సభ్యులు నిలదీశారు. మొట్టమొదటగా ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే పరిగి ప్రాంతానికి కొత్తగా వచ్చినప్పుడు, ఆయనను ప్రజలకు పరిచయం చేసి, రాజకీయంగా ముందుకు తీసుకువెళ్లేందుకు అంకితభావంతో పనిచేసిన అదే జర్నలిస్టులను ఈరోజు ఈ విధంగా అవమానించడం అత్యంత నీతిమాలిన చర్య అని తీవ్రంగా విమర్శించారు.

– ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి..
అధికార మదంతో ఊగిపోతూ నోటికి ఏది వస్తే అది మాట్లాడితే, రాబోయే రోజుల్లో నీ రాజకీయ పతనానికి జర్నలిస్టులే మొట్టమొదటి వ్యక్తులు అవుతారని, చరిత్రను తిరగరాసే సత్తా మీడియాకు ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు. స్వతంత్రంగా పనిచేసే జర్నలిస్టు యూనియన్లను సైతం కించపరిచేలా మాట్లాడడం ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. “ఇది కేసీఆర్ యూనియన్, ఈ యూనియన్ వేస్ట్, మా యూనియన్ లో జాయిన్ అవ్వండి” అంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యేకు కనీస సిగ్గుండాలని ఘాటుగా విమర్శించారు.జర్నలిస్టుల యూనియన్లకు రాజకీయాలు అంటగట్టడం ఒక్క ఎమ్మెల్యేకే చెల్లుతుందని, కష్టకాలంలో జర్నలిస్టుల సేవలను వినియోగించుకుని, అధికారం చేతికి రాగానే వారిపైనే ఎదురుదాడి చేయడం ఆయన నైజాన్ని బయటపెడుతోందని దుయ్యబట్టారు. ఒకప్పుడు తన రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదుగుదల కోసం మీడియాని అడ్డుపెట్టుకొని ఎదిగిన మీరు, ఈరోజు అదే మీడియాను, జర్నలిస్టులను విమర్శించడం ఎంతవరకు సమంజసమని సూటిగా ప్రశ్నించారు.

– జర్నలిస్టులను అవమానిస్తే తగిన మూల్యం తప్పదు..
ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించడమే కాకుండా, జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు స్పందించి ఎమ్మెల్యే తీరును ఖండించాలని కోరారు. జర్నలిస్టుల ఐక్యతను దెబ్బతీసే కుట్రలను ఎంతమాత్రం సహించేది లేదని, తమకు క్షమాపణ చెప్పే వరకు మరియు జర్నలిస్టులకు తగిన గౌరవం దక్కే వరకు పోరాటం ఆగదని వికారాబాద్ జిల్లా జర్నలిస్టు సంఘం స్పష్టం చేసింది.

– ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్
జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన ఎమ్మెల్యే వెంటనే బహుజన జర్నలిస్టులకు, విలేకరుల సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రజలకు, సమాజానికి వెన్నెముకగా నిలిచే జర్నలిస్టులపై కక్షసాధింపు ధోరణి ప్రదర్శించడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. వెంటనే ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శాసనసభ్యుని వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళనలు, చేపడతామని జర్నలిస్టు యూనియన్ హెచ్చరించారు. బహుజన జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని, ఆత్మగౌరవ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తేల్చిచెప్పారు.

మన్ కీ బాత్ నల్లబెల్లి మండల కన్వీనర్‌గా ధర్మారం క్రాంతికుమార్



నల్లబెల్లి, సెప్టెంబర్ 25 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే ‘మన్ కీ బాత్’ కార్యక్రమాన్ని నల్లబెల్లి మండలంలో ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ధర్మారం క్రాంతికుమార్‌ను మండల కన్వీనర్‌గా నియమించినట్లు బీజేపీ నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ తెలిపారు.ప్రతి నెల ప్రధానమంత్రి దేశ ప్రజలను ఉద్దేశించి నిర్వహించే ‘మన్ కీ బాత్’ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించేలా క్రాంతికుమార్ సమన్వయం చేయాలని ఆయన సూచించారు.ప్రధాని మోదీ ఆలోచనలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, దేశ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ‘మన్ కీ బాత్’ కార్యక్రమం కీలకంగా నిలుస్తుందని తడుక వినయ్ గౌడ్ పేర్కొన్నారు.

శివారెడ్డిపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం..

- రూ. 62 వేలకు లడ్డు దక్కించుకున్న శ్రీకాంత్ రెడ్డి



దోమ, సెప్టెంబర్ 26 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా, దోమ మండలం శివారెడ్డిపల్లి గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రసాదం (లడ్డు) వేలంపాట గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకుంది. ?భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుని లడ్డును దక్కించుకోవడం కోసం గ్రామస్థులు పోటీపడ్డారు. చివరకు, హోరాహోరీగా సాగిన ఈ వేలం పాటలో శివారెడ్డిపల్లి సర్పంచ్ గుడాటి లక్ష్మమ్మ కుమారుడు, దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి లడ్డును రూ. 62,000లకు దక్కించుకున్నారు.?ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. ?లడ్డును దక్కించుకున్న అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...మన గ్రామ హనుమాన్ టెంపుల్ వద్ద భక్తిశ్రద్ధలతో కొలిచిన వినాయక స్వామివారి ప్రసాదమైన ఈ లడ్డును దక్కించుకోవడం నాకు దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. స్వామివారి ఆశీస్సులు మన గ్రామంపై, ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. గ్రామ అభివృద్ధిలోనూ, ఇలాంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలోనూ ఎప్పుడూ ముందుంటాను. ఈ వేడుకను విజయవంతం చేయడానికి సహకరించిన గ్రామ పెద్దలకు, యువతకు గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కాసిపేట గురుకుల విద్యార్థులు



బెల్లంపల్లి,సెప్టెంబర్ 25): మందమర్రి సెవెన్ ఆఫ్ హోప్ హైస్కూల్‌లో నిర్వహించిన ఎస్జిఎఫ్ అండర్--19 ఫుట్‌బాల్ పోటీల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కాసిపేట విద్యార్థులు ఎం. విగ్నేశ్వర్, జి. కార్తీక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పూటూరి సంతోష్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్రస్థాయిలోనూ ఇదే క్రీడాస్ఫూర్తితో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీడీ కె. హరిష్, పీఈటీ ఎ. రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

షాద్‌నగర్ చౌరస్తాలో నిత్యం...

ట్రాఫిక్ కష్టాలు..

- భారీ లారీ నిలిచి స్తంభించిన మూడు ప్రధాన రోడ్లు..
- ప్రధాన చౌరస్తాలో పూర్తిగా కూరుకుపోయిన ట్రాఫిక్ వ్యవస్థ..
- హామీలకే పరిమితమైన పాలకుల పనితీరు
- అధికారుల తీరుపై ?స్థానికులు ప్రజాసంఘాల తీవ్ర విమర్శలు..
- పనులు మొదలుపెట్టి త్వరగా పూర్తి చేయాలని ప్రజాసంఘాల డిమాండ్



షాద్ నగర్, సెప్టెంబర్ 26 (తెలంగాణ డైలీ న్యూస్) :

చౌరస్తా విస్తరణపై ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినా అధికారుల నిర్లక్ష్యం వీడటం లేదంటూ తీవ్ర ఆరోపణలు. ?అత్యవసర సేవలకూ తప్పని అడ్డంకులు: అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్లు వెళ్లేందుకు కూడా దారి లేని దుస్థితిపై ప్రయాణికుల ఆందోళన. మరో ప్రాణం పోయే వరకు వేచి చూస్తారా?" అంటూ స్థానికులు, ప్రజాసంఘాల నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో చోటుచేసుకున్న పరిణామం స్థానికులకు నిత్య నరకాన్ని తలపించింది. రోడ్డు మధ్యలో ఓ భారీ లారీ అకస్మాత్తుగా ఆగిపోవడంతో, చౌరస్తా ప్రాంతం ఒక్కసారిగా మూసుకుపోయింది. పరిగి రోడ్డు నుంచి హైదరాబాద్ రోడ్డు వైపు వెళ్లాల్సిన ఆ వాహనం అక్కడే నిలిచిపోవడంతో, పక్కనుంచి మరో చిన్న వాహనం కూడా కదిలేందుకు కనీస స్థలం లేకుండా పోయింది. ?దీని ప్రభావం వెంటనే చుట్టుపక్కల ఉన్న మూడు ప్రధాన రహదారులపై పడింది. పరిగి రోడ్డు, మహబూబ్‌నగర్ రోడ్డు, అలాగే హైదరాబాద్ రోడ్డు వైపు వెళ్లాల్సిన వందలాది వాహనాలు రోడ్లపైనే బారులు తీరాయి. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, బస్సుల్లోని ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రతకు తోడు ట్రాఫిక్ జామ్‌తో జనం అల్లాడిపోయారు.

– అధికారుల తీరుపై ?స్థానికులు ప్రజాసంఘాల తీవ్ర విమర్శలు...

ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణ ప్రజలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాలకుల అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఒకే ఒక భారీ వాహనం అడ్డుపడితేనే మూడు ప్రధాన మార్గాలు పూర్తిగా మూసుకుపోతుంటే, ఇక రేపు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్న రోగులను తరలించే అంబులెన్స్‌లు, లేదా అగ్నిప్రమాదాలను నివారించే ఫైర్ ఇంజన్లు ఇటువైపు ఎలా వెళ్లాలని వారు సూటిగా ప్రశ్నిస్తున్నారు. చౌరస్తా విస్తరణ కోసం గతంలో ఎన్నోసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేశాం, వినతి పత్రాలు అందజేశాం, పలుమార్లు ఆందోళనలు, ఉద్యమాలు కూడా చేపట్టాం. అయినా పాలకుల నుంచి, అధికారుల నుంచి ఎలాంటి స్పందనా లేదు" అంటూ ప్రజలు మండిపడ్డారు. చౌరస్తా విస్తరణ అంశం కేవలం కాగితాలకే పరిమితమైందని, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు దుయ్యబట్టారు.

– చౌరస్తా విస్తరణ పనులు ఇంకెప్పుడూ చేపడతారు.

మున్సిపల్ అధికారులు, రోడ్లు భవనాల (ఆర్ అండ్ బి) శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ?చేతల్లో చూపాలి: చౌరస్తా విస్తరిస్తామని కేవలం మాటలతో కాలయాపన చేస్తున్నారే తప్ప, ఆచరణలో మాత్రం ఎలాంటి పనులు చేపట్టడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ పనులను తక్షణమే ప్రారంభించాలని కోరుతున్నారు. విజ్ఞప్తులు చేయడం మా పని.. పట్టించుకోకపోవడం అధికారుల, పాలకుల పని అన్నట్లుగా మా పరిస్థితి తయారైంది" అని ప్రజలు ఘాటుగా విమర్శించారు.చివరకు ప్రజల నుంచి వస్తున్న ఏకైక ప్రశ్న ఒక్కటే.. ఈ చౌరస్తా విస్తరణ ఎప్పటికీ పూర్తవుతుంది? ఇంకెన్ని ట్రాఫిక్ ఇబ్బందులు పడాలి? మరో ప్రాణం పోయే వరకు అధికారులు వేచి చూస్తారా?" అని హెచ్చరిస్తున్నారు. తక్షణమే స్పందించి ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ యంత్రాంగాన్ని కోరుతున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్



టేకుమట్ల.సెప్టెంబర్ 25 (మన విశ్వం) టేకుమట్ల మండలంలోని రామకృష్ణపూర్ (వి) గ్రామానికి చెందిన లద్దునూరి సమ్మక్క,ఎంపేడు గ్రామానికి చెందిన బొల్లి రాజయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యాన్ని అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మాతృశ్రీ ఫౌండేషన్ తరపున ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తాను అందజేశారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని దొంతుల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాఘవాపూర్ సర్పంచ్ అంబాల కిరణ్,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లద్దునూరి ఐలయ్య,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఆరకొండ రాజయ్య,మండల ఎస్సీ సెల్ నాయకులు పారణంది రాములు తదితరులు ఉన్నారు.

గ్రామస్తుల కోలాహలం మధ్య ముగిసిన గణనాథుల నిమజ్జనం



ముధోల్ (తానూర్), సెప్టెంబర్ 25మండల పరిధిలోని బెల్తరోడ గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామంలో ప్రతిష్టించిన మహాత్మ యూత్ మరియు వాయుసేన యూత్ గణేష్ విగ్రహాలను శోభాయాత్రతో ఊరేగించి, వైభవంగా నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జన శోభాయాత్రను విజయవంతం చేయడంలో యూత్ సభ్యులు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులైన రాజు, ఉమేష్, శంకర్, మహేష్, యోగేష్, సురేష్, డి.రవి, లక్ష్మణ్, మల్లేష్, కే.రవి, కృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొని నిమజ్జన మహోత్సవాన్ని దిగ్విజయం చేశారు. భక్తుల కోలాహలం, జై బోలో గణేష్ మహారాజ్ కీ జై అనే నినాదాల మధ్య నిమజ్జన వేడుకలు ఘనంగా ముగిశాయి.

నత్తనడకన కొందుర్గు - చిన్న ఉమ్మెంత్యాల బిటి రోడ్డు పనులు..

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ప్రమాదాల గురవుతున్న వాహనాదారులు
- పట్టించుకోని పాలకులు సంబంధిత అధికారులు
- ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పనుల్లో వేగం పెంచాలి
- లాలాపేట్, చిన్న ఉమ్మెంత్యాల, ప్రజల డిమాండ్



కొందుర్గు, సెప్టెంబర్ 26 (తెలంగాణ డైలీ న్యూస్) :

తరచూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు,? అధికారుల, పాలకుల తీవ్ర నిర్లక్ష్యంపై ఉమ్మెంత్యాల గ్రామ ప్రజల తీవ్ర ఆగ్రహం, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి పనులు త్వరగా పూర్తి చేసి ప్రమాదాలు అరికట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆనెగళ్ల ఆనంద్ మాదిగ డిమాండ్, రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పరిధిలోని చిన్న ఉమ్మెంత్యాల బిటి రోడ్డు నిర్మాణ పనులు అత్యంత మందకొడిగా, నత్తనడకన సాగుతుండడంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, స్థానిక గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు, పాలకుల పర్యవేక్షణ లోపం, తీవ్ర నిర్లక్ష్యం కారణంగా ఈ రోడ్డు పనులు ఎడతెగకుండా కాలయాపన చేస్తుండడంతో అమాయక ప్రజల ప్రాణాలు రోడ్డు పాలవుతున్నాయి. రోజురోజుకూ గుంతలమయంగా మారుతున్న ఈ మార్గంలో ప్రయాణించడం అంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవడమేనని ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యకృత్యమైన రోడ్డు ప్రమాదాలు.. ఆస్పత్రులపాలవుతున్న వాహనదారులు

రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం లేకపోవడం వల్ల ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు ఇతర వాహనాల డ్రైవర్లు తరచూ ఘోర రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాల బారిన పడి తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలవుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులలో మాత్రం ఎలాంటి చలనం లేకపోవడం గమనార్హం. రోడ్డు దుస్థితిని చూసి కూడా పట్టించుకోని తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

– శుక్రవారం జరిగిన మరో ఘోర ప్రమాదం

ఈ దారుణ పరిస్థితికి నిదర్శనంగా శుక్రవారం మరో ప్రమాదం చోటుచేసు కుంది. పరిగి మున్సిపల్ పరిధిలోని సుల్తాన్ నగర్ కు చెందిన ఓ వ్యక్తి అత్యవసర పని నిమిత్తం చిన్న ఉమ్మెంతాల గ్రామానికి వెళ్లి, తిరిగి వస్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు పనుల వల్ల ఆయన తీవ్రంగా గాయపడాల్సి వచ్చింది. వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఆయన ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతు న్నారు.

– పనులను వేగవంతం చేయాలి.. ప్రమాదాలను అరికట్టాలి. – ఆనంద్

అధికారులు, పాలకులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి. చిన్న ఉమ్మెంతాల బిటి రోడ్డు పనులను వెంటనే వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలి. ప్రజల ప్రాణాలను బలిగొంటున్న ఈ నిర్లక్ష్య ధోరణిని వీడి, తక్షణమే స్పందించి రోడ్డు ప్రమాదాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కొందుర్గు మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు ఆనెగళ్ల ఆనంద్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. బీటీ రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో నతనడకన కొనసాగుతూ ఉండడం వల్ల ఈ రోడ్డుపై తరచూ ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలకు గురవుతూ ప్రజలు ఆస్పత్రిలో పాలవుతున్నారు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చిన్న ఉమ్మెంతాల బిటి రోడ్డు పనులకు మోక్షం కల్పించాలని... భవిష్యత్తులో ఇలాంటి ప్రాణాంతక ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ప్రయాణికులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

రూ.3.11 లక్షలకు వినాయక లడ్డూ



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మహాదేవపురం డివిజన్ పరిధిలోని మోక్షిత్ హిల్ వ్యూ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాలనీ అధ్యక్షుడు పల్లి నరేష్ కుమార్ రెడ్డి రూ. 3.11 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.కార్యక్రమంలో మహాదేవపురం 277 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, సోమిరెడ్డి, రామనాయుడు, చంద్రశేఖర్, శ్రీధర్ గౌడ్, నర్సిరెడ్డి, కమలాకర్ రెడ్డి, గణేష్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోషకాహారంతోనే పిల్లల సంపూర్ణ ఎదుగుదల



టేకుమట్ల.సెప్టెంబర్ 25 టేకుమట్ల మండలంలోని వెలిశాల సెక్టార్ పరిధిలోని వెంకట్రావుపల్లి (బి) అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో 9వ పోషణ మాస కార్యక్రమాన్ని ఈ ఏడాది పోషణ మాసం థీమ్ మన అంగన్వాడి--మన బాధ్యతగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల చంద్రకళ హాజరై మాట్లాడుతూ తల్లులకు,పిల్లలకు పోషణ చాలా అవసరం అని పిల్లలు వయసుకు తగ్గ బరువు,ఎత్తుకు తగిన బరువు కలిగి ఉన్నప్పుడే శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు.పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు గుడ్లు,ఆకుకూరలు,పండ్లు, చిరుధాన్యాలు,పప్పు దినుసులు ఎక్కువగా అందించాలని తల్లులకు, గర్భిణీలకు,బాలింతలకు సూచించారు.గర్భిణీలు గర్భధారణ సమయంలో సీజన్‌లో లభించే ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు తీసుకోవాలని సూచించారు. పోషకాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు,పిల్లలు, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి,ఆశా వర్కర్ శారద,ఆయా కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

'చలో యాదగిరిగుట్ట'ను జయప్రదం చేయాలి

- ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలి
- టఫ్ జిల్లా అధ్యక్షుడు పోరిక గోవింద్ నాయక్
- చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ

ములుగు, సెప్టెంబర్ 25

తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టఫ్) జిల్లా అధ్యక్షుడు పోరిక గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు.శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 'చలో యాదగిరిగుట్ట' పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల హక్కులు, సమస్యలపై నిర్వహించే సదస్సుకు ములుగు జిల్లా నుంచి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, సీనియర్ నాయకులు పల్నాటి రమేష్, మాజీ ఎంపీటీసీ గాజుల శ్రీనివాస్, జహీర్ పాషా, బోయిని సదయ్య, జంగిలి మహేందర్, జరుపుల రమేష్, అల్లేపు రవి తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్

భారత్ వర్సెస్ వెస్టిండీస్ సిరీస్‌కు రంగం సిద్ధం..



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను టీమ్ ఇండియా 3-0 తేడాతో కైవసం చేసుకుంది. ఇప్పుడు స్వదేశంలో వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 17 మధ్య భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడనుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ సిరీస్‌కు సంబంధించిన వన్డే, టీ20 జట్లను ఇప్పటికే ప్రకటించింది.వెస్టిండీస్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలి వన్డే ఈ నెల 27న త్రివేండ్రం వేదికగా జరగనుంది. రెండో వన్డే 30వ తేదీన గుహటిలో, చివరిదైన మూడో వన్డే చండీగఢ్‌లో జరగనుంది. ఈ వన్డే మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయి.ఎక్కువమంది చదివినది: ఎమ్మెఎ ×అన్ఱు: అందరికీ న్యాయం చేశారు.. కానీ, ఆ ఒక్కడినే ఎందుకు బలి చేశారు గంభీర్ జీ..!టీమిండియాపై హీరో.. మిగతా జట్లపై జీరో.. 6 ఇన్నింగ్స్‌ల్లో బౌల్ట్‌ఆ తర్వాత, టీ20 సిరీస్ అక్టోబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. తొలి టీ20 మ్యాచ్ లక్నో వేదికగా అక్టోబర్ 6న, రెండో టీ20 అక్టోబర్ 9న రాంచీలో, మూడో టీ20 అక్టోబర్ 11న ఇండోర్‌లో, నాలుగో టీ20 అక్టోబర్ 14న హైదరాబాద్‌లో, చివరిదైన ఐదో టీ20 అక్టోబర్ 17న బెంగళూరులో జరగనుంది. ఈ టీ20 మ్యాచ్‌లన్నీ రాత్రి 7:00 గంటలకు మొదలవుతాయి. ఈ మ్యాచ్‌లను టీవీలో స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో, ఓటీటీలో జియో హాట్‌స్టార్‌లో వీక్షించవచ్చు.

ఆయన 12వేల పరుగులు చేసిన తోపేమో.. నా ముందు మాత్రం ఓ బచ్చా.. ఏకంగా 16 సార్లు షాకిచ్చా..



సౌతాఫ్రికాతరపున సుదీర్ఘకాలం పాటు అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన పేస్ దిగ్గజం డేల్ స్టెయిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో సుమారు ఏడు వందల వికెట్లను సాధించి అగ్రశ్రేణి బౌలర్‌గా నిలిచాడు. తన 15 ఏళ్ల ప్రయాణంలో ఎంతోమంది దిగ్గజ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన ఈ స్పీడ్ గన్, రిటైర్మెంట్ తరువాత ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మాజీ సహచర ఆటగాడు వెర్నాన్ ఫిలాండర్ తో మాట్లాడిన సందర్భంగా, ప్రస్తుత వయసులో కూడా తాను మళ్లీ బౌలింగ్ చేయడానికి ఇష్టపడే ఒక్కే ఒక్క బ్యాటర్ ఎవరనే ప్రశ్నకు ఆయన పాక్ మాజీ కెప్టెన్ మహ్మద్ హఫీజ్ పేరును బదులిచ్చాడు.క్రికెట్ ప్రపంచంలో హఫీజ్ వర్సెస్ స్టెయిన్ పోరు ఒకానొక దశలో అత్యంత ఏకపక్షంగా సాగిందని చెప్పవచ్చు. డేల్ స్టెయిన్ బౌలింగ్‌లో హఫీజ్ అనేకసార్లు ఇబ్బంది పడుతూ తక్కువ పరుగులకే వెనుదిరిగాడు. 2013లో జరిగిన సౌతాఫ్రికా పర్యటనలోనూ హఫీజ్ వికెట్ పడినప్పుడు స్టెయిన్ మైదానంలో నవ్వుతూ కనిపించిన దృశ్యాలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. స్టెయిన్ వేసిన ప్రమాదకరమైన డెలివరీలను ఎదుర్కోవడంలో హఫీజ్ తీవ్రంగా తంటాలు పడ్డారు. గణాంకాల ప్రకారం అన్ని ఫార్మాట్లలో కలిపి హఫీజ్‌ను స్టెయిన్ 15 సార్లు ఔట్ చేయడం గమనార్హం. ఇందులో ఒక్క టెస్టు క్రికెట్‌లోనే 8సార్లు ఆయనను బోల్తా కొట్టించాడు.టీమిండియాపై హీరో.. మిగతా జట్లపై జీరో.. 6 ఇన్నింగ్స్‌ల్లో బౌల్ట్అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకరిగా గుర్తింపు పొందాడు. 2007 ప్రారంభ టీ20 ప్రపంచకప్ ఫైనల్ చేరిన జట్టులో ఆయన కీలక సభ్యుడిగా ఉన్నాడు. అలాగే 2017లో ఇంగ్లండ్‌లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న పాక్ జట్టులోనూ తన వంతు పాత్ర పోషించాడు. టెస్టులు, వన్డేలు, టీ20లు అన్ని ఫార్మాట్లలో కలిపి ఆయన పన్నెండు వేలకు పైగా పరుగులు సాధించాడు. ఇందులో 16 సెంచరీలు, 54 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక బౌలింగ్‌లో 500 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 95 టెస్టు వికెట్లు, 182 వన్డే వికెట్లు, 99 టీ20 వికెట్లు ఉన్నాయి.

చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన రో-కో జోడీ..



భారత క్రికెట్ జట్టు శుభమన్ గిల్ కెప్టెన్సీలో వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య సెప్టెంబర్ 27 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ వన్డే సిరీస్ భారత జట్టుకు మాత్రమే కాకుండా, స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు ఎంతో ప్రత్యేకమైనదిగా నిలవనుంది. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు అరుదైన మైలురాళ్లను అధిగమించేందుకు కేవలం అతి కొద్ది దూరంలో నిలిచారు. దీంతో ఈ సిరీస్‌పై ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. విరాట్ కోహ్లీ అరుదైన రికార్డుటీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో మరో చారిత్రాత్మక మైలురాయికి అడుగు దూరంలో నిలిచాడు. ఇప్పటివరకు 314 వన్డే మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 14,941 పరుగులు సాధించాడు. వన్డేల్లో 15,000 పరుగుల మార్క్‌ను చేరుకోవడానికి ఆయనకు కేవలం 59 పరుగులు మాత్రమే అవసరం. ఈ సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగే తొలి మ్యాచ్‌లోనే కోహ్లీ ఈ ఫీట్‌ను సాధిస్తే, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో ప్రపంచ బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.12 వేల పరుగుల రికార్డుమరోవైపు భారతీయ దాషింగ్ ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ కూడా మరో అద్భుతమైన రికార్డుకు చేరువయ్యాడు. ఇప్పటివరకు 288 వన్డే మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 11,895 పరుగులు పూర్తి చేశాడు. వన్డే క్రికెట్‌లో 12,000 పరుగుల క్లబ్‌లో చేరడానికి ఆయనకు మరో 105 పరుగులు కావాలి. ఇప్పటివరకు ప్రపంచ క్రికెట్ చరిత్రలో కేవలం ఆరుగురు బ్యాటర్లు మాత్రమే 12 వేలకు పైగా వన్డే పరుగులు సాధించారు. ఇప్పుడు రోహిత్ శర్మ కూడా ఆ జాబితాలో చేరేందుకు సిద్ధమవుతుండటం భారత క్రికెట్ అభిమానులకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. చారిత్రాత్మక సిరీస్‌గా భారత్ -- వెస్టిండీస్ సమరంసెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ ఈ రికార్డులను మొదటి మ్యాచ్‌లోనే సాధిస్తే, ఈ సిరీస్ భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. యువ ఆటగాళ్లతో కూడిన జట్టుకు ఈ సీనియర్ ఆటగాళ్ల అనుభవం ఎంతో ఉపయోగపడనుంది. విండీస్ గడ్డపై లేదా స్వదేశంలో జరిగే ఈ మ్యాచ్‌లలో రో-కో జోడీ ఏ విధంగా రాణిస్తుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

పీసిడి ప్రియులకు షాక్.. మళ్లీ ఆకాశాన్ని తాకుతున్న ధరలు..!



. ధరలు ఒక్కసారిగా పతనం
గోల్డ్ ప్రియులకు ఊరట కలిగింది. ధరలు మరోసారి డౌన్ అవుతున్నాయి. గత మూడు వారాలుగా పసిడి దిగొస్తోంది. పెళ్లిళ్ల సీజన్ కావడం, త్వరలో వినాయక చవితి, దసరా పండగలు రానున్న క్రమంలో గోల్డ్ రేట్లు పతనమమవుతుండటం కొనుగోలు చేయాలనుకునేవారికి ఉపశమనం కల్గిస్తోంది. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణం భయాల క్రమంలో ధరలు క్రాష్ అవుతున్నాయి. అయితే ఈ ధరల పతనం అనేది ఎన్ని రోజులు ఉంటుందని ఎవరూ అంచనా వేయలేమని మార్కెట్ అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై స్పష్టత రావడం లేదు. దీంతో బంగారం ధరల్లో ఎప్పుడైనా మార్పులు జరగొచ్చని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు క్రాష్ అవ్వడంతో.. దేశీయంగా కూడా కుప్పవిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై కూలాయి. సెప్టెంబర్ 10వ తేదీన దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం.బంగారం ధరలు ఇవే..
-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,300 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా ఉంది.-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,54,300గా ఉండగా.. 22 క్యారెట్లు చూస్తే రూ.1,41,440 వద్ద ట్రేడవుతోంది.-చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,54,300, 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా కొనసాగుతోంది.-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,54,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,590గా ఉంది-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.1,54,300 వద్ద కొనసాగుతుడగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440 పలుకుతున్నాయి.వెండి రేట్లు ఇవే..వెండి ధరలు కూడా పతనమయ్యాయి. గత కొద్ది రోజులుగా స్థిరంగా కొనసాగుతున్న ధరలు.. గురువారం స్వల్పంగా తగ్గుముఖం పట్టావిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై యి. బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.2.50 లక్షలుగా ఉంది.-హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.2,54,900 వద్ద ఉండగా.. నిన్న రూ.2.55 లక్షలు పలికాయి-చెన్నైలో కిలో సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది.-ఢిల్లీలో కేజీ వెండి రూ.2,49,900గా ప్రస్తుతం ఉండగా.. బుధవారం రూ.2.50 లక్షల వద్ద స్థిరపడింది

SBI కస్టమర్లకు షాక్.. అక్టోబర్ 1 నుంచి కొత్త విత్‌డ్రా రూల్స్!



అక్టోబర్ 15వ తేదీ నుండి ఖూ× పై ఛార్జీలు అమలులోకి రానున్నాయి. దానికి ముందే దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ూదీ×) అక్టోబర్ 1, 2026 నుండి అమలులోకి వచ్చేలా తన కొంతమంది కస్టమర్ల కోసం నగదు ఉపసంహరణ నిబంధనలను మార్చింది. కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దేశించిన ఉచిత పరిమితికి మించి నగదు ఉపసంహరించుకుంటే కస్టమర్లు ఇకపై అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అందువల్ల మీకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ూదీ×)లో ఖాతా ఉండి, మీరు తరచుగా ూవీలు లేదా ఇతర మార్గాల ద్వారా నగదు ఉపసంహరించుకుంటున్నట్లయితే, దబ్బు విత్‌డ్రా చేసే ముందు కొత్త నిబంధనలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.ఈ మార్పు ఎస్‌బీఐ ఖాతాదారులందరికీ వర్తించదు. ఈ నియమం ప్రత్యేకంగా బ్రాంచుల ద్వారా తెరిచిన బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ (దీూదీణ) ఖాతాలు ఉన్న కస్టమర్లకు వర్తిస్తుంది. అక్టోబర్ 1వ తేదీ నుండి ఏమేమి మారబోతున్నాయో, నగదు ఉపసంహరణపై విధించే ఛార్జీల గురించి తెలుసుకుందాం.నెలలో ఎన్ని సార్లు ఉచితంగా నగదు ఉపసంహరణ లభిస్తుంది?
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన అధికారిక ప్లాట్‌ఫారమ్ 'శ'లో ఒక పోస్ట్‌లో ూదీ× దీూదీణ ఖాతాదారులకు ప్రతి నెలా పరిమిత సంఖ్యలో ఉచిత నగదు ఉపసంహరణలకు అనుమతి ఉందని పేర్కొంది. అయితే, అక్టోబర్ 1వ తేదీ తర్వాత నెలకు నాలుగు నగదు ఉపసంహరణల వరకు ఉచితంగానే ఉంటాయి. అంటే, నాలుగు సార్లు నగదు ఉపసంహరించుకోవడానికి అదనపు ఛార్జీ ఉండదు. అయితే, మీరు నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ నగదు ఉపసంహరించుకుంటే, అదనపు లావాదేవీ ఛార్జీలు విధించవచ్చు.4 సార్లు వరకు ఉచితంగా నగదు విత్‌డ్రా4 లావాదేవీల తర్వాత ప్రతి అదనపు నగదు ఉపసంహరణకు రూ. 15 ఛార్జీ విధించవచ్చు.
దీనితో పాటు వర్తించే జీఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుంది.సులభంగా చెప్పాలంటే, మీరు మీ ఖాతా నుండి నెలకు నాలుగు సార్లు ఉచితంగా నగదు తీసుకోవచ్చు. కానీ ఈ పరిమితికి మించి దబ్బు విత్‌డ్రా చేస్తే మీ జేబుపై అదనపు భారం పడుతుంది.డిజిటల్ లావాదేవీలపై ఛార్జీ ఉంటుందా?ఎస్‌బిఐ బ్యాంక్ ప్రకారం, ఈ మార్పు డిజిటల్ లావాదేవీలపై ప్రభావం చూపదు. అంటే వినియోగదారులు మునుపటిలాగే ఉచిత డిజిటల్ చెల్లింపులు కొనసాగించవచ్చు. అలాగే

ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేవారికి బిగ్ అలర్ట్.. వచ్చేఏడాది నుంచి కొత్త రూల్స్..!




ఆన్‌లైన్ షాపింగ్ చేసేవారి సంఖ్య పెరిగిపోతుంటుంది. ఇప్పుడు పండల సీజన్ల నేపథ్యంలో ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్‌లలో భారీ ఆఫర్లు ఉంటాయి. అయితే ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తుంటారు. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అందులో మీ పేరు, ఫోన్ నంబర్, డెలివరీ చిరునామా, లాగిన్ వివరాలు, చెల్లింపు సమాచారం ఉండవచ్చు.జనవరి 2027 నుండి అమల్లోకి రానున్న భారతదేశపు కొత్త వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026, ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లను మరింత పారదర్శకంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ నిబంధనలు ధరల నిర్ణయం, విక్రేత వెల్లడింపులు, సెర్చ్ ర్యాంకింగ్‌లు, ప్రకటనలు, డార్క్ ప్యాటర్న్‌లు, వినియోగదారుల డేటా, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో అవసరాలను కఠినతరం చేస్తాయి.పండుగ సీజన్ అయినా లేదా ఏదైనా సాధారణ రోజు అయినా, ఆన్‌లైన్ షాపింగ్ సైట్లలో కనిపించే "బంపర్ సేల్స్" "భారీ డిస్కౌంట్లు" వంటి ట్యాగ్‌లు తరచుగా మనల్ని ఆకర్షిస్తాయి. కానీ చాలాసార్లు, ఈ ఆఫర్లు కేవలం కంటికి కనిపించే మాయగానే మిగిలిపోతాయి. ఇప్పుడు, ఇ-కామర్స్ కంపెనీల ఈ మోసాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. వినియోగదారుల వ్యవహారాల శాఖ "వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026ను జారీ చేసింది. ఇవి జనవరి 1, 2027 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తాయి. డిజిటల్ మోసాల నుండి వినియోగదారులను రక్షించడం ద్వారా స్వచ్ఛమైన మరియు పారదర్శకమైన ఇ-కామర్స్ వ్యవస్థను సృష్టించడమే ఈ కొత్త నిబంధనల యొక్క ప్రధాన ఉద్దేశ్యం.2025 సంవత్సరపు గణాంకాలను పరిశీలిస్తే, జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ (చీజన)లో మొత్తం 17.71 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. వాటిలో 29 శాతం (సుమారు 5.11 లక్షలు) కేవలం ఈ-కామర్స్ రంగం నుంచే వచ్చాయి. పెరుగుతున్న వినియోగదారుల ఆందోళనలకు ప్రతిస్పందనగా, అన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు చీజన వ్యవస్థతో అనుసంధానం కావడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇది వినియోగదారుల సమస్యల వేగవంతమైన పరిష్కారానికి దోహదపడుతుంది.




చిట్టి గౌనులో గ్లామర్ అరాచకం.

బుల్లితెరపై తన నటనతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో విశేషమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్న నటి తేజస్విని గౌడ. ప్రముఖ బుల్లితెర నటుడు, బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి భార్యగా కూడా ఆమె తెలుగు ప్రేక్షకులకు బాగా సుపరిచితురాలు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే తేజస్విని, తన లేటెస్ట్ ఫొటోషూట్‌లు, పర్సనల్ లైఫ్ విశేషాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది.ఈ క్రమంలోనే తేజస్విని ఇటీవల పర్పుల్ కలర్ మోడర్న్ గౌనులో చేసిన ఫొటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సంప్రదాయ చీరకట్టులో ఎంతో పద్ధతిగా కనిపించే ఈ చిన్నది, ఈ రకమైన వెస్టర్న్ అవుట్‌ఫిట్‌లో చాలా క్యూట్‌గా, గ్లామరస్‌గా దర్శనమిచ్చింది. లూజ్ హెయిర్, సింపుల్ మేకప్, ఆకట్టుకునే నవ్వుతో ఇచ్చిన భంగిమలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.ఈ క్రమంలోనే తేజస్విని ఇటీవల పర్పుల్ కలర్ మోడర్న్ గౌనులో చేసిన ఫొటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సంప్రదాయ చీరకట్టులో ఎంతో పద్ధతిగా కనిపించే ఈ చిన్నది, ఈ రకమైన వెస్టర్న్ అవుట్‌ఫిట్‌లో చాలా క్యూట్‌గా, గ్లామరస్‌గా దర్శనమిచ్చింది. లూజ్ హెయిర్, సింపుల్ మేకప్, ఆకట్టుకునే నవ్వుతో ఇచ్చిన భంగిమలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.బుల్లితెర సీరియళ్ల ద్వారా తనదైన గుర్తింపు తెచ్చుకున్న తేజస్విని, నిత్యం డిఫరెంట్ ఫ్యాషన్ శైలులను ట్రై చేస్తూ ట్రెండీ లుక్స్‌లో అలరిస్తుంటుంది. ఒకవైపు ట్రెడిషనల్ వేర్‌లో పద్ధతిగా కనిపిస్తూనే, మరొకవైపు వెస్టర్న్ గౌన్లలో ఎంతో అందంగా మెరిసిపోతూ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొడుతోంది. ఈ లేటెస్ట్ క్యూట్ పిక్స్ చూసిన అభిమానులు, నెటిజన్లు “బ్యూటిఫుల్”, “చాలా క్యూట్‌గా ఉన్నారు” అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. బుల్లితెర సీరియళ్ల ద్వారా తనదైన గుర్తింపు తెచ్చుకున్న తేజస్విని, నిత్యం డిఫరెంట్ ఫ్యాషన్ శైలులను ట్రై చేస్తూ ట్రెండీ లుక్స్‌లో అలరిస్తుంటుంది. ఒకవైపు ట్రెడిషనల్ వేర్‌లో పద్ధతిగా కనిపిస్తూనే, మరొకవైపు వెస్టర్న్ గౌన్లలో ఎంతో అందంగా మెరిసిపోతూ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొడుతోంది. ఈ లేటెస్ట్ క్యూట్ పిక్స్ చూసిన అభిమానులు, నెటిజన్లు “బ్యూటిఫుల్”, “చాలా క్యూట్‌గా ఉన్నారు” అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ మంచి క్రేజ్ ఉన్న తేజస్విని, తమిళ టెలివిజన్ పరిశ్రమలో పలు ప్రముఖ సీరియళ్లలో నటించి మెప్పించారు. ముఖ్యంగా జీ తమిళం ఛానల్‌లో ప్రసారమైన ‘విద్యా రాణి’ కుటుంబ ప్రేక్షకులను

సాయి దుర్గ తేజ్‌ను కాపాడిన అబ్దుల్ ఫర్హాన్ ఇప్పుడేం చేస్తున్నాడు



టాలీవుడ్ సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్ ఐదేళ్ల క్రితం ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. 2021 సెప్టెంబరులో బైక్ పై వెళుతున్న ఆయన ప్రమాదవశాత్తూ కింద పడ్డాడు. ఈ యాక్సిడెంట్ లో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. చాలా రోజుల పాటు ఆస్పత్రి బెడ్ పైనే ఉండిపోయాడు. ఆ తర్వాత దేవుడి దయతో పూర్తిగా కోలుకున్నారు. ఈ నేపథ్యంలో యాక్సిడెంట్ జరిగి ఐదేళ్లు పూర్తి కాగా మరోసారి ఆ చేదు సంఘటనను గుర్తు చేసుకున్నాడు సాయి దుర్గ తేజ్. ఈ నేపథ్యంలో .. ‘రీబర్త్ డే’ అంటూ సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడీ మెగా మేనల్లుడు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ఇదే క్రమంలో కొందరు నెటిజన్లు యాక్సిడెంట్ సమయంలో సాయి దుర్గ తేజ్ ను కాపాడిన అబ్దుల్ సయ్యద్ ఫర్హాన్ ప్రస్తావనను తీసుకొచ్చారు. వీటికి స్పందించిన సుప్రీం హీరో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఒక పోస్ట్ పెట్టాడు. ‘సయ్యద్ అబ్దుల్ ఫర్హాన్ గురించి అడుగుతున్న వారందరికీ నేను చెప్పేది ఏంటంటే.. నేను ఇప్పటికే అతనికి ఆర్థికంగా సాయం చేశాను. అలాగే, అతనికి కుటుంబ బాధ్యతలు ఉన్నందున తన పనిపై తాను దృష్టి పెట్టుకునేలా, తనను వేరే ఏ విధంగానూ డిస్టర్బ్ చేయవద్దని అతను కోరాడు. అందుకే ఈరోజు నా మెసేజ్ కేవలం నన్ను ఆశీర్వదించిన వారందరి కోసమే. ఇప్పుడు కొందరు డాక్టర్లు, అంబులెన్స్ డ్రైవర్, ఇతర వ్యక్తుల గురించి నన్ను అడగొచ్చు. నాకు స్పృహ వచ్చిన తర్వాత పెట్టిన నా మొదటి వీడియోలోనే.. నా ఆరోగ్యం కుదుటపడేలా నాకు అండగా నిలిచి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలిపాను. అలాగే ఇప్పుడు నన్ను తిడుతున్న వారికి కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీ ప్రేమ, దయ ఏ రూపంలో వచ్చినా దాన్ని స్వీకరించడానికి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను’ అని రాసుకొచ్చాడు సాయి దుర్గ తేజ్. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతోంది. అంతకు ముందు రీ బర్త్ అంటూ షేర్ చేసిన పోస్ట్ లో ‘.. ‘సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం ఇదే రోజున నాకు నా కుటుంబ సభ్యులతో పాటు ఫ్రెండ్స్ సపోర్ట్‌తో నాకు జీవితంలో రెండో ఛాన్స్ లభించింది. మీ సపోర్ట్‌లో ప్రతి ఒక్కటీ



దసరా, హిట్ 3 రికార్డులు బద్దలు.. నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్ కొట్టిన ప్యారడైజ్

నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ది ప్యారడైజ్ బాక్సాఫీస్ దగ్గర భారీ ఓపెనింగ్ అందుకుంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రిలీజ్‌కు ముందు నుంచే అడ్వాన్స్ బుకింగ్స్‌తో హైప్ క్రియేట్ చేసిన ఈ సినిమా.. తొలిరోజు వసూళ్లలోనూ తన సత్తా చాటింది. తాజా సమాచారం ప్రకారం ది ప్యారడైజ్ ఇండియాలో తొలిరోజు ఇప్పటివరకు రూ.34.65 కోట్ల నెట్ వసూళ్లు సాధించిందని తెలుస్తుంది. ఈ కలెక్షన్స్ ఇంకా ఫైనల్ కాకపోవడంతో ఫస్ట్ డే పూర్తయ్యే సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ది ప్యారడైజ్ తొలి రోజు వసూళ్లు నాని గత సినిమాల ఓపెనింగ్ రికార్డులను దాటేశాయి. ఇప్పటివరకు నాని కెరీర్‌లో మంచి ఓపెనింగ్స్ అందుకున్న దసరా, హిట్: 3 కేస్ సినిమాలను కూడా ఈ మూవీ దాటేసింది.సీరియల్‌లో సింపుల్ లుక్స్.. సోషల్ మీడియాలో మాత్రం రచ్చ రచ్చ.. ఈ అమ్మడు ఎవరో తెలుసా.?దసరా తొలి రోజు సుమారు రూ.23.20 కోట్ల వసూళ్లు సాధించగా, హిట్: 3 కేస్’ ఫస్ట్ డే దాదాపు రూ.21 కోట్ల రేంజ్‌లో వసూళ్లు రాబట్టింది. ఈ నేపథ్యంలో ది ప్యారడైజ్ ఓపెనింగ్ నానికి కొత్త బెంచ్‌మార్క్‌గా నిలిచింది. ది ప్యారడైజ్‌కు తెలుగు మార్కెట్‌లోనే అత్యధిక రెస్పాన్స్ లభించిందని తెలుస్తుంది. తాజాగా సమాచారం ప్రకారం తెలుగు వెర్షన్ ద్వారా రూ.25.10 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. హిందీలో రూ.1.82 కోట్లు, తమిళంలో రూ.1.02 కోట్లు నెట్ కలెక్షన్స్ వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నాని క్రేజ్, భారీ థియేట్రికల్ రిలీజ్, ముందస్తు బుకింగ్స్ సినిమాకు భారీ ఓపెనింగ్ రావడానికి రిలీజ్‌కు ముందే ‘ది ప్యారడైజ్’ అడ్వాన్స్ బుకింగ్స్ భారీ స్థాయిలో నమోదయ్యాయి.16 ఏళ్లకే చేదు అనుభవం.. బీ గ్రేడ్ సినిమాలు..! అప్పుడు తినడానికి తిండి లేక తిప్పలు.. ఇప్పుడు వందల కోట్లకు మహారాణిదసరా తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కావడంతో ది

శ్రీకాళహస్తీశ్వరాలయంలో హీరోయిన్ డింపుల్ హయాతి



టాలీవుడ్ హీరోయిన్ డింపుల్ హయాతి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కెరీర్ ప్రారంభంలో కొన్ని చిన్న సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ గద్దలకొండ గణేశ్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అందులో ఆమె నటించిన స్పెషల్ సాంగ్ సూపర్ హిట్ గా నిలిచింది. దీని తర్వాత పలు సూపర్ హిట్ సినిమాల్లో హీరోయిన్ గా నటించి మెప్పించిందీ అందాల తార. అయితే ఎందుకో స్టార్ డమ్ తెచ్చుకోలేకపోయింది. ఈ ఏడాది ప్రారంభంలో భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో హీరోయిన్ గా కనిపించింది డింపుల్. ఇప్పటివరకు తన అందం, డ్యాన్స్‌తో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ రీసెంట్ గా తిరుమలలో తన అద్భుతమైన క్లాసికల్ డ్యాన్స్‌తో భక్తులను మైమరిపించింది. కూచిపూడి నృత్యం చేసి అందరి మన్ననలు అందుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామి,అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంది డింపుల్. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కాగా హీరోయిన్ డింపుల్ హయాతి గల్ఫ్ (2017) సినిమాతో నటిగా కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత అభినేత్రి 2, గద్దలకొండ గణేశ్, యురేకా, ఖిలాడీ, రామబాణం, దిల్ మార్, అత్రంగిరే (హిందీ), వీరమే వాగై సూదం (తమిళ్), భర్త మహాశయులకు తదితర సినిమాలు డింపుల్ కు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ‘భోగి’ అనే చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది డింపుల్. ఇందులో శర్వానంద్ హీరోగా నటిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



బిగ్ బాస్ ఇంట్లో టెన్షన్.. ఆమె బ్యాక్ బిచ్చింగ్ స్టార్.. అతను కన్నింగ్

బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది. మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం



రిలీజ్‌కు ముందే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లోకి ‘రాకా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ ‘రాకా’. హాలీవుడ్ రేంజ్ లో సోషియో ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతోన్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ సంస్థ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఇప్పుడు రిలీజుకు ముందే ఈ సినిమా హిస్టరీ క్రియేట్ చేసింది. ‘రాకా’ టీమ్ 37 మంది నటీనటులను ఏకకాలంలో చిత్రీకరించి, రియల్-టైమ్‌లో అత్యధిక మంది కదలికలను క్యాప్చర్ చేసిన సినిమాగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఓ స్పెషల్ ఈవెంట్ నిర్వహించింది. ఇందుకు సంబంధించిన వీడియోని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ‘రాకా’పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.“రాకా’ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో ఎక్కినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా ఒక రిమార్కబుల్ ఫీట్ సాధించినందుకు మేము చాలా గర్వపడుతున్నాం. ఇది వరల్డ్ సినిమాకి ఒక కొత్త బెంచ్ మార్క్ సెట్ చేస్తుంది. అందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు. రాకాతో కేవలం ఇండియన్ స్టాండర్డ్స్ మాత్రమే కాదు, గ్లోబల్ స్టాండర్డ్స్ లిమిట్స్ సెట్ చేస్తున్నాం. మాకు ఈ అరుదైన గౌరవాన్ని ఇచ్చినందుకు ‘గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్’కు నేను థ్యాంక్స్

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.